ప్రకాశం జిల్లా తేది:12.02.2024

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు.

శాంతిభద్రతలను పరిరక్షించడంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, మహిళల భద్రతను పెంచడంలో ప్రధాన భూమిక.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యం:జిల్లా ఎస్పీ గారు

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించగా సాధారణ బదిలీలు లో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గారిని *ASP (అడ్మిన్)* కె.నాగేశ్వరరావు, *ASP* (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, *AR* అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, అన్ని సబ్ డివిజనల్ డిఎస్పీలు, సీఐలు, ఆర్ఐ లు, ఎస్సైలు పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, డీజీపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ఎటువంటి రాజీ లేకుండా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, దానితో పాటు మహిళల భద్రత ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని క్రైమ్ తీరుపై లోతుగా చర్చించి, బెటర్ పోలీసింగ్ అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. జిల్లా గూర్చి పూర్తి అవగాహన సాధించి అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామని, అలాగే రాబోయే ఎన్నికలలో దృష్టిలో పెట్టుకొని ప్రశాంత వాతావరణంలో పటిష్టమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించబడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా ముందు ఉంటానని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు *24* గంటలు అందుబాటులో ఉంటానన్నారు.

అందరి సహకారంతో జిల్లాను నేర రహితంగా నిలిపేందుకు, పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, పాత్రికేయులు మరియు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.


INTEGRITY




POLICE
INTEGRITY



